తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం
05 మే 2026



# అధికారుల కనుసన్నల్లోనే కబ్జాల పర్వం?

- గాజులరామారంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- ఇంచార్జి ఎంఆర్వో అండతోనే జరుగుతున్నాయంటూ ఆరోపణలు
- హైడ్రా మౌనం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నిస్తున్న జనం

**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందనే విమర్శలు తీవ్రమవుతున్నాయి. ముఖ్యంగా గాజులరామారం పరిధిలో కోట్ల రూపాయల విలువైన సర్కారు భూములు అన్యాక్రాంతమవుతున్నా రెవెన్యూ యంత్రాంగం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారుల అండదండలతోనే భూబకాసురులు బరితెగిస్తున్నారన్న అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి.

గాజుల రామారం పరిధిలోని సర్వే నంబర్లు 329, 307, 342 ప్రాంతాల్లో అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలు మళ్లీ ఊపందుకున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇక్కడ ఆర్ఐగా పనిచేసిన సుధాకర్‌ను డీటీగా, ఇంచార్జి ఎంఆర్వోగా నియమించిన వారం, పది రోజుల వ్యవధిలోనే పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వెలిశాయని వారు పేర్కొంటున్నారు. ఈ కబ్జాల వ్యవహారంలో ఇతర అధికారులు జోక్యం చేసుకోకుండా సదరు ఇంచార్జి ఎంఆర్వో అడ్డుకుంటున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇది పక్కా ప్రణాళికతో సాగుతున్న భారీ భూకుంభకోణమనే ఆందోళన వ్యక్తమవుతోంది. సుమారు ఆరు నెలల క్రితం సర్వే నంబర్ 307లో పేదలు వేసుకున్న ఇళ్లను



ఆదరబాదరగా కూల్చివేసిన హైడ్రా అధికారులు.. ఇప్పుడు యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అమాయకులు నష్టపోయిన తర్వాత కంటితుడుపు చర్యలు చేపట్టడం దారుణమని మండిపడుతున్నారు. గత, ప్రస్తుత పరిస్థితులను గూగుల్ మ్యాప్స్ ద్వారా పోల్చి చూస్తే అక్రమాల బాగోతం ఇట్టే బయటపడుతుందని స్థానికులు వివరిస్తున్నారు. పరిస్థితి మరింత చేయిదాటక ముందే జిల్లా కలెక్టర్, ఆర్డీవో వెంటనే స్పందించి ఇంచార్జి ఎంఆర్వో పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని, ప్రభుత్వ భూములను కాపాడి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.




**ప్రభుత్వ భూములు కాపాడాలంటూ హైడ్రాకు వినతులు**

## కావలి అమృతమ్మకు ప్రముఖుల శుభాకాంక్షలు



**బంట్వారం మే 4 (జనం సాక్షి)**

సామాజిక కార్యకర్త కావలి అమృతమ్మ పి ఎల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి పుట్టినరోజున పలువురు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తెన్నేటి కృష్ణ ప్రసాద్ పార్లమెంటు డిప్యూటీ స్పీకర్, మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు వివేకానంద గౌడ్, డాక్టర్ ఆరేపల్లి రాజేందర్, ఎన్‌టిపిసి రిటైర్డ్ ఎండి, పిఎల్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జస్వంత్ తేజ్, ఎన్జీవోలు మెడికల్ డిపార్ట్మెంట్ అమృతమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కరోనా సమయంలో తన ప్రాణాలకు తెగించి 150 మంది కరోనా పేషంట్లతో ఉంటూ వారికి ధైర్యాన్ని ఇచ్చి ఆరోగ్యపరమైన సలహాలు ఇచ్చారు. 30 సంవత్సరాలుగా 10 లక్షల పెన్నులు పేద పిల్లలకు అందజేశారు. 5000 మందికి ప్రభుత్వ పాఠశాలలో ఉమ్మడి రంగారెడ్డి ఉమ్మడి మెదక్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలలో హైదరాబాదులో పంపిణీ చేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకై నిరంతరం కృషి చేస్తున్నారు. బాల్యం పిల్లలు హక్కు పిల్లలందరూ చదువుకోవాలి ఈనాటి పిల్లలే రేపటి పౌరులని ఆయా గ్రామాలలో నినాదం చేస్తూ పాదయాత్రలు రచ్చబండ సమావేశాలు అదేవిధంగా బాల్యవివాహాలను అరికట్టాలని వరకట్న దురాచారాలను నిషేధించాలని మారుమూల గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు సలహాలు సూచనలు నిరంతరము చేస్తూ ఉంటారు. మునుముందు ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేయాలని తన ఆశిస్తున్నారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత స్థాయికి చేరాలి ఉన్నత విద్యను అభ్యసించాలి మంచి హోదాలో ఉండాలి అనే ఆశిస్తూ నిరంతరం కృషి చేస్తున్నారు.

## గాంధీ భవన్‌లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు జయంతి వేడుకలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నిరాడంబర రాజకీయ వేత్త స్వర్గీయ జలగం వెంగళరావు జయంతి వేడుకలు నాంపల్లిలోని గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ జలగం వెంగళరావు చిత్రపటానికి పూలమాల వేసి





ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. “జలగం వెంగళరావు క్రమశిక్షణకు, అంకితభావానికి మారుపేరు. ముఖ్యమంత్రిగా ఆయన హయాంలో రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా నీటిపారుదల రంగం, పరిపాలనా సంస్కరణల్లో ఆయన వేసిన పునాదులు నేటికీ ఆదర్శనీయం. సామాన్య కార్యకర్త స్థాయి నుండి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన ఆయన జీవితం నేటి తరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం’ అన్నారు. గాంధీ భవన్‌లో కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో జలగం వెంగళరావు పాత్రను కొనియాడుతూ పలువురు నేతలు ప్రసంగించారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయుడు సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరాశ్రయులు, అనాథలకు దుస్తులు పంపిణీ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రోడ్ల పక్కన పుట్‌పాత్‌ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్టేడియంలో మ్యాచ్ సమయంలో సెల్‌ఫోన్ల చోరీలు



హైదరాబాద్, మే 04: ( జనం సాక్షి ) ఉప్పల్ స్టేడియంలో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా అభిమానుల రద్దీని ఆసరాగా చేసుకుని సెల్‌ఫోన్ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను ఉప్పల్ పోలీసులు అరెస్ట్ చేశారు. మ్యాచ్‌ల కారణంగా భారీగా ప్రేక్షకులు స్టేడియానికి తరలివస్తుండటంతో జనసందోహాన్ని ఉపయోగించుకుని ఈ చోరీలకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. నారాయణపేట జిల్లాకు చెందిన లింగారెడ్డి అనే అభిమాని మ్యాచ్ వీక్షించేందుకు ఉప్పల్ స్టేడియానికి వచ్చాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో అతని సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా స్టేడియం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను గుర్తించి, సాంకేతిక ఆధారాల సహాయంతో వారి కదలికలను ట్రాక్ చేశారు. అనంతరం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి వారిని అదుపులోకి తీసుకున్నాయి. విచారణలో నిందితులు మహమ్మద్ బాబర్ మరియు సద్దాం హుస్సేన్‌గా గుర్తించారు. మ్యాచ్‌ల సమయంలో ప్రేక్షకుల మధ్య తిరుగుతూ అప్రమత్తం లేకుండా ఉన్న వారి సెల్‌ఫోన్లను చాకచక్యంగా దొంగిలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుంచి పలు విలువైన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు ఉప్పల్ స్టేడియం పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అదనపు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ పర్యవేక్షణను పెంచినట్లు తెలిపారు. స్టేడియంలోకి ప్రవేశించే ప్రతి వ్యక్తిపై కఠిన తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అభిమానులు కూడా తమ వ్యక్తిగత వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా మొబైల్ ఫోన్లు, పర్సులు వంటి విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపించినా వెంటనే సమీప పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. భారీ జనసందోహం ఉండే క్రీడా వేడుకలు, కార్యక్రమాల్లో ఇలాంటి చోరీలకు అవకాశముంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి ఘటనలను నివారించగలమని పోలీసులు తెలిపారు.

# గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు భరోసా

### కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హామీ



ఉప్పల్, మే 04 ( జనం సాక్షి ): హబ్సీగూడ డివిజన్ పరిధిలోని రామంతాపూర్ పెద్ద చెరువు కట్టపై గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు కాంగ్రెస్ నేత కంది శ్రవణ్ కుమార్ రెడ్డి భరోసా కల్పించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయన అక్కడికి చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, చెరువుల సుందరీకరణలో భాగంగా గుడిసెలు తొలగించాల్సి వచ్చిన పరిస్థితిలో పై అధికారులతో చర్చించి బాధితులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత కొన్నేళ్లుగా చెరువు కట్టపై నివసిస్తున్న నిరుపేదలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, చెరువు కట్ట ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ అధ్యక్షుడు గన్నారం విజయ్ కుమార్, ధర్మా నాయక్, కిషన్ నాయక్, లక్ష్మా రెడ్డి, మురళీ ముదిరాజ్, మాలు నాయక్, గుండు రాజన్న, వాసు నాయక్, సుమన్ నాయక్, సాయి కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్‌లో అభివృద్ధి పనుల వేగం

# చిల్కానగర్, బీరప్పగడ్డలో శంకుస్థాపనలు



ఉప్పల్, మే 04 ( జనం సాక్షి ): చిల్కానగర్ మరియు బీరప్పగడ్డ డివిజన్లలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. మొత్తం 1 కోటి 12 లక్షల వ్యయంతో పలు కాలనీలు, బస్తీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ మరియు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ హాజరై పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి ఇప్పటికే 129 కోట్లతో విస్తృత పనులు చేపట్టినట్లు తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పూర్తయిన గల్లీల్లో దశలవారీగా సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగుతోందని పేర్కొన్నారు. మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అభివృద్ధి రూపంలో అమలు చేస్తున్నామని చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయించడం ఎమ్మెల్యే ప్రత్యేక కృషి ఫలితమని ప్రశంసించారు. అలాగే మల్లికార్జున్ నగర్ శివారులో ఔట్‌లెట్ పనులు త్వరలోనే మంజూరు చేసి పూర్తి చేస్తామని తెలిపారు. హైకోర్టు కాలనీ హెచ్ఎంటీ చెరువు అభివృద్ధికి 30 కోట్ల నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. డివిజన్‌లో వైకుంఠధామాల అభివృద్ధికి కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# త్యాగయ్యకు సంగీత నీరాజనం

### ఎస్వీకేలో వైభవంగా సద్గురు త్యాగరాజ జయంతి ఉత్సవాలు

### భక్తిభావంలో మునిగితేలిన సంగీతాభిమానులను




ముషీరాబాద్, మే 4 (జనం సాక్షి): సద్గురు త్యాగరాజ 259 వ జయంతి సందర్భంగా సోమవారం నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నాగసుధ చల్లా, స్రవంతి పెద్దిరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో త్యాగరాజ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. త్యాగరాజ స్వామి రచించిన అనేక ప్రసిద్ధ కీర్తనలను వివిధ కళాకారులు ఆలపించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. సంగీత రసికులను భక్తి పరవశ్యం లో ముంచెత్తింది. సంగీతాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. వాయిద్య సహకారంగా వయలిన్‌పై ఫణిబాల, మృదంగంపై సుసర్ల శర్మ అందించిన నైపుణ్యం సంగీత కచేరీకి మరింత మాధుర్యాన్ని జోడించింది. ప్రముఖ సంగీత విద్వాంసురాలు డాక్టర్ ఎం.వి. కమల రమణి తన శిష్యబృందంతో కలిసి త్యాగరాజ పంచరత్న కృతులను భక్తిశ్రద్ధలతో ఆలపించారు. నిర్వాహకులు సంగీత విద్వాంసులు, వాద్య సహకారం అందించిన కళాకారులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి సంగీత రసికులు, కళాకారులు, పలువురు ప్రముఖులు హాజరై ఉత్సవాలను విజయవంతం చేశారు. నాగసుధ చల్లా 2016లో మలేషియా దేశంలోని కౌలాలంపూర్‌లో త్యాగరాజ జయంతి ఉత్సవాలను ప్రారంభించి, అప్పటి నుంచి ప్రతి ఏడాది నిరాటంకంగా నిర్వహిస్తున్నారు. ఔత్సాహిక కళాకారులు, ముఖ్యంగా చిన్నారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే వేదికను అందిస్తూ వస్తున్నారు.

# రైతు వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి



శంకర్ పల్లి,మే 4(జనం సాక్షి) తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మహాలింగాపురం క్లస్టర్ లో ఏ ఈ ఓ మొహినుద్దీన్ మరియు ఆయా క్లస్టర్ గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో రైతు వారోత్సవాలు ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటిరోజు నేల ఆరోగ్య పరిరక్షణ, భూసారం, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలు వివరించారు. ఈ సందర్భంగా మహాలింగాపురం సర్పంచ్ మాచన్న గారి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఒకే చోట అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి రైతుల సందేహాలకు సలహాలు,సూచనలు ఇవ్వటంతో పాటు నూతన వ్యవసాయ పద్ధతుల గురించి వివరించడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని క్లస్టర్ లోని అన్ని గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం భూసారాన్ని కాపాడేందుకు రైతులతో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలం ఖాన్ గూడ సర్పంచ్ కందూరి మాధవి శ్రీనివాస్ గౌడ్, మహాలింగాపురం ఉప సర్పంచ్ శ్రీనివాస్,ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు తిమ్మారెడ్డి, మురళి,అనూష,చరణ్, నవీన్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

### మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో

# బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వక భేటీ



ముషీరాబాద్ మే 04 (జనం సాక్షి): హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ సోమవారం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ని ముంబైలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్, అసోం అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సాధించిన ఘన విజయం పట్ల ఫడ్నవిస్ కి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ భేటీలో భాగంగా పలు సమకాలీన రాజకీయ అంశాలు, రాష్ట్రాల అభివృద్ధికి సంబంధించిన విషయాలపై ఇరువురు నేతలు స్నేహపూర్వకంగా చర్చించారు. దత్తాత్రేయ మాట్లాడుతూ ఈ విజయాలు దేశవ్యాప్తంగా ప్రజలు అభివృద్ధి, నీతివంతమైన, పారదర్శక పరిపాలన, సంస్కరణలు పై ఉంచిన నమ్మకానికి నిదర్శనం అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా పార్టీ మరింత బలోపేతం అవుతోందని ఆయన పేర్కొన్నారు.

# రైతు వారంలో భాగంగా వ్యవసాయంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు

### సాయిల్ టెస్టింగ్ నుంచి నేచురల్ ఫార్మింగ్ వరకు రైతులకు సమగ్ర మార్గదర్శనం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 4 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4 నుండి మే 9 వరకు నిర్వహిస్తున్న "రైతు వారము" కార్యక్రమం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో ఉత్సాహంగా కొనసాగుతోంది. రైతాంగానికి ప్రత్యక్ష ప్రయోజనం కలిగించేలా జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికల వద్ద వ్యవసాయానికి సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి కె. చంద్రకళ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా రైతులకు సాయిల్ శాంపిల్స్ సేకరణ ప్రాముఖ్యతను వివరించి, వాటిని సక్రమంగా సేకరించే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేసి, వాటి ఆధారంగా సరైన ఎరువుల వినియోగం ఎలా ఉండాలో రైతులకు స్పష్టంగా తెలియజేశారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడుతూ దిగుబడులు పెంచేలా సమగ్ర ఎరువుల యాజమాన్యం పై మార్గనిర్దేశం చేశారు. అదనంగా నానో యూరియా వినియోగం, సహజ వ్యవసాయం (ఫ్ఛ్బతీబ్శ్రీ ఖీబతీఎఱఅస్త్ర), వ్యవసాయ యంత్రీకరణ వంటి ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించేందుకు వీటిని ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సన్న వరి రకాల సాగుపై కూడా సూచనలు అందించారు. ఈ కార్యక్రమాల ద్వారా రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పంట దిగుబడులను పెంచుకోవడంతో పాటు ఖర్చులను తగ్గించుకోవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి పేర్కొన్నారు. రైతు వారంలో భాగంగా ప్రతి రోజూ ప్రత్యేక థీమ్‌లతో కార్యక్రమాలు నిర్వహించి రైతులకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అధికార యంత్రాంగం కోరింది.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 4 (జనంసాక్షి):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు. భూ వివాదాలు, పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, మున్సిపల్ సమస్యలు తదితర అంశాలపై మొత్తం 74 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మరియు నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, నిబంధనల ప్రకారం అతి తక్కువ సమయంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజలకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం



**మోమిన్ పేట మే 04 ( జనం సాక్షి):** మోమిన్ పేట్ మండల పరిధిలో సయ్యద్ అలీపూర్ గ్రామానికి చెందిన యుద్దాల నాగయ్య అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముద్దాల లలిత జైపాల్ మృతుని కుటుంబానికి నగదు 5000 రూపాయలు ఆర్థిక సాయం గ్రామస్తులతో కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మోహన్ అడివయ్య ఆనందం ఏ కుమార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారత అభ్యుదయ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**రాజేంద్రనగర్,మే4(జనంసాక్షి)** జియాగూడలోని భారత అభ్యుదయ హై స్కూల్ 1995--96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి చదివిన స్నేహితులు చాలా కాలం తరువాత ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా "భారత అభ్యుదయ హై స్కూల్-1996 సొసైటీ"ని ఏర్పాటు చేసి అందరిని ఒక వేదికపైకి తీసుకువచ్చారు. సొసైటీ ద్వారా భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గతంలో చేసిన కార్యక్రమాలు, సాధించిన విజయాలను పరస్పరం పంచుకున్నారు. రాత్రి వరకు కొనసాగిన ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు పాటలు, ఆటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 40 మందికి పైగా పూర్వ విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కబ్జా గురైన భూముల విషయంలో విచారణ చేపట్టాలి

### మొండి గౌరెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం తాసిల్దార్‌కు ఫిర్యాదు



**యాచారం, మే 5(జనం సాక్షి ):** మండల పరిధిలోని మండల గ్రామంలో కబ్జాకు గురైన ఐదు ఎకరాల భూమి విషయంలో ప్రభుత్వం తక్షణమే విచారణ చేపట్టాలని కోరుతూ గ్రామపంచాయతీ సర్పంచ్ కొలను రమాదేవి, ఉప సర్పంచ్ బడే కుమార్, వార్డు సభ్యులు సోమవారం యాచారం తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వేనెంబర్ 127 లో గ్రామ మాజీ సర్పంచ్ బండిమీది కృష్ణ, మాజీ వార్డు సభ్యులు ఎట్టి లక్ష్మయ్య, ఐదు ఎకరాల భూమిని కబ్జా చేసి అక్కడ ఎలాంటి కట్టడాలు లేకున్నా ఇంటి నెంబర్లు తీసుకున్నారని వారు ఆరోపించారు. ఈ భూమిని మరికొంతమందికి గుర్తు చప్పుడు కాకుండా అమ్మి ఇంటి నెంబర్లు తీసుకున్నారని తెలిపారు. ఈ భూమికి సంబంధించి ఆర్డిఓ, మండల ఎంపీవో కు ఫిర్యాదు చేసామన్నారు. తక్షణమే ఆ భూమిని స్వాధీనం చేసుకొని సర్వే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తాండ్ర రవీందర్ తో పాటు రైతులు పాల్గొన్నారు.

## ఫార్మా సిటి బాధిత రైతులకు అండగా తీన్మార్ మల్లన్న



**యాచారం, మే 5(జనం సాక్షి )** ఫార్మాసిటీ బాధిత రైతులకు తమ పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రైతులకు హామీ ఇచ్చారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న గిరిజన రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఆయన మద్దతు పలికారు. రైతులతో పాటు కింద కూర్చొని రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ప్రభుత్వం మెడలు వంచి సమస్యను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇప్పటి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిలు తాము అధికారంలోకి రాగానే ఫార్మాసిటీని రద్దు చేస్తాం రైతుల భూములు రైతులకు తిరిగి ఇస్తామని గొప్పలు చెప్పారు. ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు. కోర్ట్ ఆర్డర్ ను అధికారులు ధిక్కరించి భూ సేకరణ చేస్తూ రైతులపై కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం మెడలు వంచి గజ భూమి కూడా పోనివ్వకుండా చూస్తామన్నారు పట్టిన నమ్ముకొని బతుకుతున్న రైతులకు న్యాయం చేస్తానన్నారు. 45 డిగ్రీల ఎండలో గత 54 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా లేదని విమర్శించారు. రైతులు కురుమిద్ద మరలకుంట తండాలో చేస్తున్న ఉద్యమం ప్రపంచానికి తెలివాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడానికి త్వరలో కార్యచరణను రూపొందిస్తామని హామీ ఇచ్చారు. రైతులందరూ ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మిద్ద సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఫార్మా వ్యతిరేక ఉద్యమ నాయకులు కవుల సరస్వతి, శ్రీకాంత్ నాయక్, కుందారపు నారాయణ, అనసూయ, కిషన్ నాయక్, కానమురి గణేష్, బొద్దు సందీప్ రెడ్డి, కురుమిద్ద,మేడిపల్లి,తాడిపర్తి, నానక్ నగర్,గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

### వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి



**యాచారం,మే 5(జనం సాక్షి** ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న రైతు వేదికల్లో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలు భాగంగా రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను పంపిణీ చేశామన్నారు. నేలను కాపాడుదామని ప్రతిజ్ఞ చేయించారు. నానో ఎరువుల వాడకం మట్టి నమూనా పరీక్షలకు సంబంధించి రైతులకు వివరించారు. నీటి నిర్వహణ పంటల మార్పిడి గురించి రైతులకు తెలిపారు. తెగుళ్ళ నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవినాథ్, ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో బిజెపి విజయోత్సవ సంబరాలు

## నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించింది : మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం



**చేవెళ్ల, మే 04 (జనంసాక్షి)** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని, అదే నమ్మకం ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించిందని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ (భాజపా) కూటమి విజయం సాధించడం పట్ల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఎన్నికల ఫలితాలు వెల్లడైన అనంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలో చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో భాజపా శ్రేణులు విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా "భారత్ మాతాకీ జై" "బీజేపీ జిందాబాద్" నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ పట్టణ కేంద్రంలోని బీజాపూర్ రహదారిపై భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో బాణాసంచా పేల్చి కార్యకర్తలకు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు మద్దతుగా ఎన్డీఏ కూటమిపై విశ్వాసం వ్యక్తం చేశారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని, అదే నమ్మకం ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించిందన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో సాధించిన విజయాలు భాజపా విధానాలకు ప్రజల మద్దతును స్పష్టంగా తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ స్థాయికి చేరేలా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జిల్లా జనరల్ సెక్రటరీ జ్ఞానేశ్వర్, డా.వైభవ్ రెడ్డి కుంచం శ్రీనివాస్, మాణిక్య రెడ్డి, కృష్ణ గౌడ్, గోటూరి శంకర్ గౌడ్, కౌన్సిలర్ పెద్దోళ్ళ దయాకర్, సత్యనారాయణ, చీర శ్రీనివాస్, అశోక్, విఠల్ రెడ్డి, కలెంల మహేందర్, మధుసూదన్ రెడ్డి, సంజీవ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, అభిషేకర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, పురషోతం రెడ్డి, గణేష్, పాగా వెంకటేష్, శివ, రాఘవేందర్, రమేష్, బీరప్ప, శ్రీకాంత్ రెడ్డి, నగేష్, జైపాల్, శివ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీకాంత్, అంజి, నగేష్, మాణిక్యం, గోపాల్, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సాహంతో సంబరాల్లో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది: చిలుక మధుసూదన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు, మే 4(జనం సాక్షి ):** రైతు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు అవగాహన కార్యక్రమాల సందర్భంగా సోమవారం నుండి శనివారం వరకు "రైతు వారం"గా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం అబ్దుల్లాపూర్ మెట్టు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 8 వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని, రైతు సంక్షేమం కోసం అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని చెప్పారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని, ఆ పద్ధతులను అవలంబించాలని సూచించారు. గత ప్రభుత్వ అప్పుల కారణంగా ఏర్పడిన ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ, రైతులకు మేలు చేసే విధంగా ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కల్తీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, మార్కెట్ ధరలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్నదని తెలిపారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను రైతులు వినియోగించుకోవాలని కోరారు.అనంతరం రైతులతో ప్రతిజ్ఞ చేయించి, భూసార పరీక్షలు నిర్వహించుకున్న రైతులకు గుర్తింపు పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, సర్పంచ్‌లు మండుగుల విజయ శ్రీశైలం గౌడ్, కోట ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు ఏడీఏ పద్మజ, ఏడీహెచ్ అరుణ, ఎంఏఓ పల్లవి తదితరులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ అరాచకత్వాన్ని అణిచివేసి ప్రజలు



**మర్పల్లి, మే 04 (జనంసాక్షి)** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాగంగా మూడు రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించడంతో మర్పల్లి మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఫలితాలు దేశంలో నరేంద్ర మోదీ గారి అవినీతి రహిత పాలనకు మరియు పేదల సంక్షేమం పట్ల ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనమని కొనియాడారు పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ అరాచకత్వాన్ని అణిచివేసి ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని ఆయన పేర్కొన్నారు.తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో, మోసపూరిత పాలనతో ప్రజలను వంచిస్తోందని, ప్రజల్లో వారిపై తీవ్ర వ్యతిరేకత ఉందని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ విజయ సంబరాల్లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పలువురు నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు: జిల్లా నాయకులు లక్ష్మణ్,సీనియర్ నాయకులు బలరాం గౌడ్, నాగన్న మండల ప్రధాన కార్యదర్శులు శ్రీమంత్ కుమార్, శివకుమార్, రాజేందర్ రెడ్డి, రమేష్, సాయి తదితరులు.నరేంద్ర మోదీ నాయకత్వం వర్ధిల్లాలని, దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ఈ సందర్భంగా నాయకులు నినదించారు.

# దేవుడైన 'విధి'కీ తల వంచాల్సిందే

## మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి



**దోమ మే 04 జనం సాక్షి.** దేవుడైన"రాముడే విధి కీ తల వంచాల్సి వచ్చింది" విధిరాత మార్చలేము " అనే తత్వాన్ని లవకుశ నాటకం ద్వారా తెలుసుకోవచ్చు అని దోమ మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి తెలిపారు. ఆదివారం దోమ గ్రామ పంచాయతీ ఆ వరణలోని చావడి దగ్గర గ్రామ కళాకారులూ ఏర్పాటు చేసుకున్న లవ కుశ నాటక ప్రారంభ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు.తన చెల్లెలుకు జరిగిన అవమానం భరించలేక రావనుడు సీతను అపహారించడం అయోధ్య పురంలో సీతదేవినీ ప్రజలు అవమానంగా చూడడం తో రాముడు రాజుగా దర్మం కోసం తన భార్యను అడవికి పంపడం "లవ కుసులు తండ్రి రామున్నే ప్రశ్నించడం వంటి మహోత్తర గట్టమే ఈ నాటకం అని అన్నదమ్ముల ప్రేమలు త్యాగాలు తల్లి దండ్రుల పట్ల పిల్లల గౌరవం వంటివి.ఈ నాటకంలో స్పష్టంగా వినవచ్చు మారుతున్నా సొసైటీ లో కుటుంబ నేపత్యం కలిగిన ఈ అట ద్వారా ప్రజలు ప్రేరణ గా తీసుకోవాలి అని రాజిరెడ్డి సూచించారు లవ కుశ ఆటలో సీత రాముల లక్ష్మణుడు వారి కుటుంబం అంత ఏకం కావడానికి ఆంజనేయ స్వామి పాత్ర కూడా గొప్పది అని అందుకు ప్రజలు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడం మరవ కూడదు అని మాజీ సర్పంచ్ యం రాంచంద్ర రెడ్డి అన్నారు.రెండు మాపులు జరిగే ఈ ఆటకు అందరు సహకారం అందించాలని కళాకారులూ నిర్వాహకులు కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం



**దోమ మే 04 జనం సాక్షి** దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో నేడు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ మేనేజర్ వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389 చెల్లించబడుతుందని తెలిపారు. అలాగే సన్న రకం వరి ధాన్యానికి రూ. 2389తో పాటు అదనంగా రూ. 500 బోనస్ అందజేస్తామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి (కృష్ణ), ఉప సర్పంచ్ సంతోష్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. శేఖర్, బసన్న గౌడ్, వెంకయ్య, ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చేవెళ్ల మండలంలో రైతు వారోత్సవం



**చేవెళ్ల, మే 04 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధిలోని 4 రైతు వేదికల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద సోమవారం రైతు వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆలూర్ రైతు వేదికలో పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ మాట్లాడుతూ.. రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల వినియోగంపై శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. అలాగే భూసార పరీక్షల ప్రాముఖ్యతను వివరించి, రైతులకు భూసార పరీక్ష ఫలితాల కార్డులను పంపిణీ చేశారు. ఈ ఫలితాల ఆధారంగా ఎరువుల యాజమాన్యాన్ని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాల కోటేశ్వరరావు, రమ్య, ప్రతిభ, వరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# దగాపడ్డ రైతు పక్షాన పోరాడితే అరెస్టులా...?

## తాండూర్‌లో మంత్రుల పర్యటన వేళ ఉద్రిక్తత




**తాండూరు మే 4( జనంసాక్షి )** రైతుల హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకులు యు. రమేష్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం తాండూరులో నిర్వహించ తలపెట్టిన రైతు వారోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొననున్న నేపథ్యంలో, బీజేపీ రాష్ట్ర నాయకులు యు. రమేష్ కుమార్‌ను పెద్దేముల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కుటుంబ సభ్యుల శుభకార్యం ఉండడంతో, తన స్వగ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో ఉదయం 6 గంటల సమయంలో ఉన్న రమేష్ కుమార్‌ను పోలీసులు అకస్మాత్తుగా అరెస్ట్ చేసి, అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా యు. రమేష్ కుమార్ తీవ్రంగా స్పందిస్తూ మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అరెస్టులతో మా గొంతు నొక్కలేరని మండిపడ్డారు. తాండూరు గడ్డపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుంది. కానీ, మంత్రులు శ్రీధర్ బాబు , తుమ్మల నాగేశ్వరరావు జిల్లాకు వస్తున్నారంటే చాలు పోలీసులను పంపి మమ్మల్ని ముందస్తుగా అరెస్టులు చేయించడం ఏ రకమైన రాజకీయమని ప్రశ్నించారు.రైతు వారోత్సవాల పేరిట ఈ సంబరాలు ఎవరి కోసం? రూ. 2 లక్షల రుణమాఫీ కాలేదు, రైతు భరోసా అతీగతీ లేదు, గిట్టుబాటు ధర లేక రైతులు గోస పడుతుంటే. ఏ ముఖం పెట్టుకుని మీరు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రశ్నిస్తే భయమెందుకు.మంత్రులను మేము నిలదీస్తామని, మా నియోజకవర్గ సమస్యల మీద గళం విప్పుతామని మీకు అంత భయం ఎందుకు.మీరు నిజంగా రైతులకు మేలు చేసి ఉంటే, మమ్మల్ని అరెస్టులు చేయాల్సిన అవసరం ఏముందన్నారు. పోలీసుల రాజ్యాంగమా..కాంగ్రెస్ రాజ్యాంగమా. లాఠీలతో, పోలీసు బలగాలతో ఉద్యమాలను అణచివేయాలని చూడటం మీ అవివేకమన్నారు. మమ్మల్ని జైల్లో పెట్టినంత మాత్రాన ప్రజల తరపున మేము చేసే పోరాటం ఆగదన్నారు. మీరు ఎన్ని అరెస్టులు చేసినా, ఎన్ని అక్రమ కేసులు పెట్టినా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీజేపీ మిమ్మల్ని వదిలిపెట్టదన్నారు.ముందస్తు అరెస్టులు చేయడం అంటేనే మీ ఓటమిని మీరు అంగీకరించినట్టు. తాండూరు ప్రజలు, ముఖ్యంగా రైతన్నలు మీ డ్రామాలను గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో మీకు తగిన బుద్ధి చెప్తారు.వారితో పాటు బీజేపీ నాయకులు రాములు, రవి, పరిపూర్ణ చారి, తాండూరు పట్టణశీలో నాగారం మల్లేశం, కృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ తదితరులను కూడా అరెస్టు చేసారు.

# సిరిపురం గ్రామంలో అధ్వానంగా రోడ్లు



**మర్పల్లి, మే 04 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం సిరిపురం గ్రామంలోని ఆరో వార్డు రహదారి అధ్వానంగా తయారైంది. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఈ దారి గుంతలమయంగా మారి, రాళ్లు తేలి ప్రయాణికులకు చుక్కలు చూపిస్తోంది. ముఖ్యంగా రాత్రి సమయాల్లో ఈ రోడ్డుపై నడవాలంటే ప్రజలు జంకుతున్నారు. ఈ మార్గంలో రెండు కిరాణా షాపులు ఉండటంతో నిత్యం ప్రజల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అయితే రోడ్డుపై పెద్ద పెద్ద రాళ్లు తేలి ఉండటంతో, నిత్యావసరాల కోసం వెళ్లే వృద్ధులు, చిన్న పిల్లలు తడబడి కిందపడుతూ గాయాలపాలవుతున్నారు. ద్విచక్ర వాహనదారులు సైతం అదుపుతప్పి పడిపోతామనే భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం సాగిస్తున్నారు.రోడ్డు దుస్థితిపై స్థానిక నివాసితులు పలుమార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. వినతులు ఇస్తున్నామే తప్ప, మా రోడ్డుకు మాత్రం మోక్షం కలగడం లేదు అని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంపై గ్రామంలో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి, ఆరో వార్డులో నూతన సి.సి. రోడ్డు నిర్మించి తమ ఇబ్బందులను తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే అధికారులు ప్రజా ప్రతినిధులే బాధ్యత వహించాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

## విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన బీజేపీ నాయకులు



**మహేశ్వరం,మే4(జనంసాక్షి):** మూడు రాష్ట్రాలల్లో బీజేపీ పార్టీ భారీ విజయం సాధించడంతో మహేశ్వరం మండలం బీజేపీ అధ్యక్షుడు యాదిష్ ఆధ్వర్యంలో సోమవారంమహేశ్వరం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ...తెలంగాణలో బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు.దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కడారి జంగయ్య యాదవ్,మిద్దె సుదర్శన్ రెడ్డి,కుండే వెంకటేష్,యాదయ్య గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, దేశ్యా నాయక్,కాసాని వెంకటేష్,బుగ్గని శంకర్,కాసుల సురేష్,పాండు నాయక్,శ్రావణ్, పరమేష్ పలువురు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ



**మహేశ్వరం,మే4(జనంసాక్షి):** జీహెచ్ఎంసీ పరిధిలోని తుక్కుగూడలో కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్సీ సురభి వాణిదేవి 117 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సురభి వాణిదేవి మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా అధికారులుప్రత్యేకచొరవతీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, మహేశ్వరం తహశీల్దార్ చిన్న అప్పల నాయుడు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు జల్లెల లక్ష్మయ్య యాదవ్,బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు సామెల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ సర్కిల్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకటమణికరన్




**నిజాంపేట్ మే 4 (జనం సాక్షి)** దుండిగల్ సర్కిల్ 59 లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దుండిగల్ డిప్యూటీ కమిషనర్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. అందులో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన 2 దరఖాస్తులు, టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించిన 3 దరఖాస్తులు స్వీకరించబడినవి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నాలా డైవర్షన్ చేపట్టాలి
## అల్వాల్ ప్రజావాణిలో డీసీకి కాలనీవాసుల మొర




**అల్వాల్, మే 4(జనంసాక్షి):** ప్రజావాణికి వినతులు వెల్లువెత్తాయి. సోమవారం అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో భూదేవి నగర్, రాజీవ్ నగర్ కాలనీల నివాసితులు డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లును కలిసి ఫిర్యాదు చేశారు. తమ ప్రాంతంలో నాలా డైవర్షన్ పనులను తక్షణమే చేపట్టాలని, వర్షాకాలంలో ముంపు ముప్పు తప్పించాలని కోరారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పెన్షన్ల జాప్యాన్ని నివారించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి. శేఖర్, విజయ్ మోహన్, చంద్రశేఖర్, సాయి బాబా, మోహన్ రావు, రాజు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులం జీవనోపాధి కోల్పోతున్నాం
# మా పట్టపొలాలు మాకే ఉండాలి



**మొయినాబాద్ జనం సాక్షి మే 04** పంట పొలాలను ప్రభుత్వం తీసుకుంటే జీవనోపాధి కోల్పోతామని అజిత్ నగర్ రైతులు ఆవేదనతో రైతు వేదికలో ఆందోళన నిర్వహించారు మా పొలాలు మాకే ఉండాలని ప్రభుత్వ పరంగా పట్టాలు ఉన్నాయని ఈ పట్టాలకు రైతుబంధు తో పాటు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొంటూ ఆవేదన చేశారు సోమవారం మొయినాబాద్ రైతువేదికలో అజిత్ నగర్ రైతులు దాదాపు 30 మంది రైతులతో పాటు నలుగురు కౌన్సిలర్లు పాల్గొని ప్రభుత్వము అజిత్ నగర్ సమీపంలో గల సర్వే నంబర్ 151.. 176 లో గల ఈ 30 మంది రైతులకు ఉన్న భూమిని కూరగాయల మార్కెట్ తో పాటు పూల మార్కెట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము కోరుచుండడంతో రైతుల ఆవేదన కూడా తెలుసుకోవాలని కోరుకుంటూ రైతు వేదికలో జరుగుతున్న రైతు వారోత్సవాల్లో అధికారుల ముందు వారి బాధలను ఆవేదాన్ని తెలియజేస్తూ కొద్దిసేపు ఆందోళన చేశారు దీంతో అధికారులు స్పందిస్తూ మీ భూములకు సంబంధించిన కేవలం నివేదిక తయారు చేయడం జరుగుతుందని మీ సమస్యలు కూడా అధికారులకు తెలియజేస్తామని తెలపడంతో రైతులు మా భూములు ఎట్టి పరిస్థితుల్లో వదిలేయడని మా జీవనోపాధి ఈ భూములపై ఆధారపడి ఉందని పేర్కొంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో అజీమ్ నగర్ కౌన్సిలర్లు చనువల్లి అమరేందర్ రెడ్డి చాకలి యాదగిరి మంచు పోచయ్య మాణిక్యంతో పాటు రైతులు అల్లం సుధాకర్ రెడ్డి బాల్రెడ్డి మల్లేష్ మల్లయ్య యాదయ్య యాదగిరి అంజమ్మ రైతులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ



**మొయినాబాద్, మే 04 (జనంసాక్షి)** చేవెళ్ల నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న వివిధ పనుల పురోగతిపై ముఖ్యమంత్రికి వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.

## ఎక్ మామిడి గ్రామంలో విషాదం

# ట్రాన్స్‌ఫార్మర్ షాక్‌తో రైతు పసుల రాజు ఎద్దు మృతి

**నవాబుపేట్ మే 4 (జనం సాక్షి)** నవాబుపేట్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్లు బిగిస్తున్నారు వాటికి ఇబ్బందులు కాకుండా విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ చుట్టూ నాలుగు దిక్కుల గజం దూరంన జాలి నిర్మించినట్లయితే రైతుల పశు వులు దూడలు మరణించకుండా ఉంటాయని ఆయా గ్రామాల రైతులువిద్యుత్ అధికారుల పై దుమ్మెత్తిపోస్తున్నారని ఎన్నిసార్లు ఫిర్యాదులు కూడా చేసిన మండల విద్యుత్ అధికారి శ్రీకాంత్ రెడ్డి అందుబాటులో ఉండడు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడు ఆయన ఎక్కడుంటాడో ఏం చేస్తాడో పై అధికారులు ఆయన పైన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల రైతులు విద్యుత్ దగ్గర్లపై ఫిర్యాదు చేస్తున్నారు. గ్రామాలలో ప్రతిరోజు ఏ గ్రామంలో ఎక్కడైనా విద్యుత్ షాట్ కొట్టడంతో పశువులు మేకలు దోలు మృతి చెందుతున్నాయి వాటికి మృతికి



కారణమైన విద్యుత్ అధికారులపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు.రైతుల భూములలో ట్రాన్స్ఫార్మర్లు బిగించి వాటిచుట్టు జాలి ఏర్పాటు చేయకపోవడం వల్ల మండల విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం చేయటం వలన రైతుల ఎడ్లకు విద్యుత్ షార్ట్ తకడం వల్ల రైతుల ఎడ్లు పంటపల్లెలో మృతి చెందుతున్నాయని ఆయా గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. ఎక్ మామిడి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. సోమవారం ఉదయం రైతు పసుల రాజు ఎద్దు, పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి కరెంట్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు లక్ష రూపాయల విలువగల ఈ ఎద్దు మృతి చెందడంతో రైతు పసుల రాజు కి తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ ఘటనపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, పొలాల్లో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లకు సరైన రక్షణ చర్యలు లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, నష్టపోయిన రైతు పసుల రాజుకి తగిన పరిహారం అందించి న్యాయం చేయాలని గ్రామస్తులు మరియు బాధిత రైతు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బీఆర్ఎస్ యువనాయకుడు

# మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు



**జనం సాక్షి (ఫరూఖ్ నగర్ )** షాద్ నగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యువనాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో కేక్ కట్ చేసి, నాయకులు తమ అభిమాన నాయకుడికి హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ పట్ల ఆయన కట్టుబాటును కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్, నాయకులు చీపిరి రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, జుట్టు బాలరాజు, బిక్షపతి, చెర్క శివ, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, శేఖర్, కుమార్, వెంకటేష్, అనిల్, శీలం శ్రీకాంత్, ప్రవీణ్, సతీష్, వంశీ, అనిల్, చింటూ, సంతోష్, పవన్, డల్లు, నాని, లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

## పులుమామి గ్రామంలో రైతు వేదిక కార్యాలయంలో

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ దాన నర్సింలు

నవాబుపేట్ మే 4 ( జనం సాక్షి) తెలంగాణ ప్రభుత్వం నిర్వ హిస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రణాళికలో భాగంగా పులుమామిడి, చించల్పేట్, ఎల్లకొండ, గ్రామాలలో రైతుల సమస్యలు సమావేశంలో నిర్వహించినారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచి దాన నర్సింలు ఉపసర్పంచ్ నాగిరెడ్డి, పంచాయతీ వారి, ఊరెల్లా సుధాకర్ రామలక్ష్మి, పద్మ పాపయ్య, హరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి నితిన్, రైతు వారోత్సవం కార్యక్రమం ను రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించినారు. రైతువేదిక కార్యాలయాలు ప్రతి గ్రామంలోని రైతులు కార్యక్రమానికి హాజరైనారు పంట పొలాల్లో పండించే నేల ఆరోగ్య పరిరక్షణ- సమతుల ఎరువుల వినియోగం సహజ వ్యవసాయం నాణ్యమైన విత్తనాల, రైతులు పండించే పంటలు, వరి మొక్కజొన్న, కంది, కూరగాయలు యొక్క రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ ఏ ఈ ఓ లోకేశ్వరి తెలిపారు.వినియోగం పంట ఋణాలు వ్యవసాయ యాంత్రి) కరణ వంటి అంశాలపై రైతులకుశాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన కార్యక్రమం నిర్వహంచబడును. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాపతినిధులు, అధికారులు వార్డుమెంబర్లు, ఏఎంసీ చైర్మెన్, డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మెన్, డైరెక్టర్లు, రైతులు పాల్గొని వ్యవసాయశాఖ వారు అందించే సలహాలను రైతులు అంది పుచ్చుకుని మెరుగైన



దిగుబడులు సాధిస్తారని ఆశిస్తున్నాము వ్యవసాయ శాఖలో పండించడం పంటను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఆమె అన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే, రైతు బీమా, రైతుబంధు, రైతు భరోసా, యొక్క రైతులు యొక్క ప్రభుత్వం ఇచ్చే పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డిపల్లి, లింగంపల్లి, పులుమామిడి రైతులు పాల్గొని ఒక సమావేశాన్ని ఇచ్చిన ఆదేశాల దరఖాస్తులు చేసుకున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న రైతులు ప్రభుత్వం ఇచ్చే ఆదేశాల రైతులు మక్కలు, వరి కంది, కుసుమలు, పత్తి, పండించిన పంటలు రైతు వేదికలో ఉన్నటువంటి గ్రామ దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

## బీరప్ప స్వామి కళ్యాణంలో

# పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం,మే4 (జనంసాక్షి):** మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ బీరప్ప స్వామి కామరతి దేవి కళ్యాణ మహోత్సవం సోమవారం ఒగ్గు పూజారులు వైభవంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణ మహోత్సవంలో మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు క్యామ మల్లేష్,కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఉప సర్పంచ్ జోరల రమేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజు,పోతర్ల అంబయ్య యాదవ్, పోల్కము బాలయ్య కురుమ, కాడమోని ప్రభాకర్,కటికెల మహేందర్,దుద్దు కృష్ణ యాదవ్,ఆనందం,ఆదిల్ ఆలీ,పలు పార్టీల నాయకులు,కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతకు పునరంకితం కావాలి: ఎమ్మెల్యే మర్రి

**అల్వాల్, మే 4(జనంసాక్షి):** పార్టీ సంస్థాగత బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో కృషి చేయాలని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం (191) డివిజన్ బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం సోమవారం సిటిజన్ కాలనీలోని మాంగల్యం బ్యాంకెట్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ స్థాయిలో సమర్థవంతమైన కమిటీలను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీని క్షేత్రస్థాయి



నుంచి శక్తివంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టి, పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై అప్రమత్తంగా ఉంటూ, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని స్పష్టం చేశారు. కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని భవిష్యత్తు నిర్ణయాలు ఉంటాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, అనిల్ కిషోర్ గౌడ్, జేఏసీ వెంకన్న, టోపీ ఆనంద్, ఖలీల్, తోట నరేందర్ రెడ్డి, అరుణ్ రావు, శేఖర్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, అతిక్ బాయ్, జావేద్, పవన్, రేవంత్ రెడ్డి, శరణ గిరి, నార్ల సురేష్, ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, ఆరిఫ్, రెహ్మత్ ఖాన్, సులోచన, వర్షా, శారద, సబిత తదితరులు పాల్గొన్నారు.

# దప్పిక తీర్చేందుకు చలివేంద్రం




**అల్వాల్, మే 4 (జనంసాక్షి):** మండుతున్న వేసవిలో బాటసారుల గొంతు తడపడమే పరమావధిగా తుర్కపల్లి బొల్లారం రైల్వే స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో భానుడి భగభగలకు ప్రయాణికులు, కార్మికులు అల్లాడుతున్న తరుణంలో, వారికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ రెడ్డి సహకారంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమని పేర్కొంటూ, ప్రజా సేవలో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శోభన్, పుట్నాల కృష్ణ, జేఏసీ వెంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.